# రాష్ట్ర వ్యాప్త ఆటోల బంద్ కు బి ఆర్ టి యు సంపూర్ణ మద్దతు.

నర్సంపేట డిసెంబర్05(వుదయం ప్రతినిధి): బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోన యువరాజు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని మహాలక్ష్మి పథకంతో రోడ్డున పడ్డ ఆటోడ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న జరిగే రాష్ట్రవ్యాప్త ఆటోల బందు కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతుందని యువరాజు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఆటో డ్రైవర్ కి 10000 రూపాయలు ఇస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి మాట తప్పారని మహాలక్ష్మి పథకంతో నష్టపోతున్న ఆటో డ్రైవర్ను ఆదుకుంటామని చెప్పి మాట తప్పిందని రెక్క ఆడితే డొక్కా నిండని ఆటో డ్రైవర్ల కు మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా రేవంత్ సర్కార్ నిర్ణయాలు ఉన్నాయని ఉపాధి లేక ఫైనాన్సో ఆటోలు తీసుకొని జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వారి కుటుంబాలను 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



ప్రతి ఆటో డ్రైవర్ కు నెలకు పదివేల రూపాయలు భృతి ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 1000 కోట్ల రూపాయలతో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికి ఆ ఊసే లేదని అన్నారు. లైసెన్స్ పొందిన కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి లేబర్ శాఖ ద్వారా 5 లక్షల ఎక్స్గ్రేషియా గత ప్రభుత్వంలో చెల్లించేదని ఇప్పుడు ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఆ ఎక్స్గ్రేషన్ డబ్బులు అందటం లేదని ప్రభుత్వం చెల్లించవలసిన ప్రీమియం ఎల్ఐసి సంస్థకు చెల్లించకపోవడమే ఇందుకు కారణం అని అన్నారు. రాష్ట్రంలో రోడ్డు టాక్సీ, ఫిట్నెస్, ఇన్సూరెన్స్ ల పేరుతో ఆర్టీవో అధికారుల వేధింపులు కూడా ఎక్కువ అవుతున్నాయని గత ప్రభుత్వం శాశ్వతంగా రోడ్డు టాక్స్ ను మాఫీ చేసి ప్రభుత్వమే చెల్లించిందని గుర్తు చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగా ఉపాధ్యాయులకు చిరు సత్కారం.

## మండల విద్యాశాఖాదికారి ఎస్ .రమాదేవి.

పరకాల డిసెంబర్ 5 (వుదయం ప్రతినిధి): ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పరకాల భవిత కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్ రమాదేవి అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ మండలంలోని ధీవ్యాంగుల పిల్లలకు భవితా సెంటర్ లో ఐ.ఈ.ఆర్. పి ఉపాధ్యాయులు చేస్తున్న భోధన చాలా బాగుందని, ఈ సౌకర్యాలను మండలంలోని ధీవ్యాంగుల పిల్లలందరూ ఉపయోగించు కోవాలని తెలియజేశారు. ఇందులో భాగంగా మండలంలో పనిచేస్తున్న ధీవ్యాంగా ఉపాధ్యాయులకు చిరు సత్కారం మరియు పిల్లలకు భాహుమతులు ప్రధానం చేశారు.
ఈ కార్యక్రమంనకు మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు
సి హెచ్.మధు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పరకాల ప్రధానోపాధ్యాయులు
ఎం. డి.గౌస్ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు
డి.తిరుపతి రావు భవితా సెంటర్ ఇంచార్జ్ జి. రమాదేవి ఉపాధ్యాయులు ఆర్.సంధ్య ఎం.సంధ్యారాణి,



ఏ సరోజన ఎం.ఆర్.సి సిబ్బంది శ్రీనివాస్, మహేందర్, సి. ఆర్. పి లు రఘుబాబు శ్రీలత పార్ట్ టైమ్ ఉపాధ్యాయులు సారంగపాణి, జ్యోతి. పిల్లల తల్లి తండ్రులు , పిల్లలు పాల్గొన్నారు.

# ఆరాధ్య ఫౌండేషన్ నాయకునికి పరామర్శ



తుంగతుర్తి/జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 5,(వుదయం ప్రతినిధి): తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని జాజిరెడ్డి గూడెం మండల కేంద్రానికి చెందిన ఎర్ర జెండా బాటలో నడిచిన ఆరాధ్య ఫౌండేషన్ మండల నాయకుడు కొమ్ము విజయ్ తల్లి మరణించడం జరిగింది. మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమ కారులు, ఆరాధ్య ఫౌ%శీ%డేషన్ ఛైర్మెన్ డాక్టర్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్. ఈ కార్యక్రమంలో ప్రజలు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి డే ఏర్పాట్లపై జీఎం సమీక్ష



బెల్లంపల్లి, డిసెంబరు05 (వుదయం ప్రతినిధి) ఈ నెల 23 తేదీన నిర్వహించనున్న సింగరేణి డే ఏర్పాట్లపై అన్ని విభాగాల అధిపతులతో గోలేటిలోని జీఎం కార్యాలయంలో జీఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీ భీమన్న మైదానం లో లైటింగ్, బ్యాండ్, సౌండ్ సిస్టం, కళా బృందాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జిఎం సూచించారు. హరిత గృహాల ఎంపిక, దీపాలంకరణ పోటీల నిర్వహణ పై సూచనలు చేశారు. పిల్లల ఆట వస్తువులు
, గృహోపకరణాలు, తినుబండారాలు వంటి స్టాల్ ల ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. సమావేశంలో ఎస్ ఓ టూ జీఎం కె రాజమల్లు , ఏరియా ఇంజనీర్ భీమ్ రావ్ జాడే, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, ఎస్ఈ (సివిల్) మదీనా బాషా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహణ కలెక్టర్

బోడపాటి వరప్రసాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిసెంబర్05(వుదయం ప్రతినిధి): బ్యూరో ముందుగానే ప్రకటించిన తేదీలో ఉదయం 9 గంటల నుంచి సంబంధిత రెవెన్యూ గ్రామంలో సదస్సులు ప్రారంభం.. ఏ గ్రామంలో ఏరోజు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారో అధికారులు ముందుగానే తెలియజేస్తారు తహసిల్దారు నేతృత్వంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులతో కూడిన బృందాలు రెవెన్యూ సదస్సులో పాల్గొంటాయి..22%ఖ%, ఫ్రీ హోల్డ్ భూ ఆక్రమణలకు సంబంధించి సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి..భూ వివాదాలు లేకుండా చర్యలు చేపట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్క్షేత్రస్థాయిలో భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి డిసెంబర్ 6 నుంచి 2025 జనవరి 8 వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో, మండల సర్వేయర్, ఎండోమెంట్స్ , వక్ఫ్ బోర్డ్ ,రిజిస్ట్రేషన్ ,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ల ప్రతినిధులతో కూడిన బృందాలు ప్రతి గ్రామంలో పర్యటించి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సంబంధిత సమస్యలపై ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారన్నారు. ప్రత్యేకంగా 22%ఖ%, ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి భూ ఆక్రమణల పై సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారాలు పొందాలని ప్రజలకు సూచించారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను గ్రీవెన్స్ రెడ్రసెల్ పోర్టల్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మాడ్యూల్లో ఎప్పటికప్పుడు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో షెడ్యూలు ప్రకటించి, సదస్సు



నిర్వహణకు ముందే సదరు గ్రామానికి సంబంధిత అధికారులు సమాచారం ఇస్తారన్నారు. భూ వివాదాలు తగ్గించేలా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని భూ సమస్యల పరిష్కారానికి ప్రజల నుంచి ఎటువంటి రుసుము వసూలు చేయరని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత రెవెన్యూ గ్రామంలో ముందుగానే ప్రకటించిన తేదీలో ఉదయం 9 గంటలకు రెవెన్యూ సదస్సులు ప్రారంభమవుతాయన్నారు. సంబంధిత మండల తహసిల్దార్ రెవెన్యూ గ్రామంలో అన్ని ప్రాంతాలను పర్యటించి గ్రామసభ లేదా రెవెన్యూ సదస్సులు జరిగే ప్రాంతంలో ఈ సదస్సులు యొక్క ఉద్దేశం ఏమిటో ప్రజలకు వివరిస్తారన్నారు. అనంతరం ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించి వారికి అక్నాలెడ్జిమెంట్ ఇస్తారన్నారు. వీలైతే సంబంధిత సమస్యకు సంబంధించి క్షేత్రస్థాయి విచారణ అక్కడే జరుపుతారని..లేనిపక్షంలో ఏ రోజున ఏ సమయంలో తహసిల్దార్ నేతృత్వంలోని బృందం విచారణ జరుపుతారో ప్రకటిస్తారన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాలలో కొత్తగా తయారుచేసిన ఆర్ఓఆర్ను చదివి వినిపించి సమస్యలు ఏదైనా ఉంటే నమోదు చేసుకుంటారన్నారు. భూ సంబంధిత వివాదాలు గ్రామంలో ఏవైనా ఉంటే సంబంధిత వ్యక్తులు/ సంస్థలు తహసిల్దార్ సమక్షంలో ఒక ఒప్పందానికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు.

రాష్ట్రస్థాయి బృందాలు రెవెన్యూ సదస్సులు అందిన ఫిర్యాదుల స్థితిగతులను ఆన్లైన్ ద్వారా మానిటర్ చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలున్న ప్రజలు పాల్గొని తమ సమస్యలకు పరిష్కారాలు పొందాలని కలెక్టర్ తెలిపారు.

# మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా ప్రభాస్ ఎన్నిక

కొండపాక డిసెంబర్05(వుదయం ప్రతినిధి): కొండపాక మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా వెలికట్ట గ్రామానికి చెందిన మెరుగు ప్రభాస్ ఎన్నికయ్యారు. రెండు నెలల కింద ఆన్లైన్ పద్ధతిలో జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ యూత్ ఓటర్లు నన్ను మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికై పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల అండదండలతో పార్టీ అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఎన్నికల్లో నా గెలుపుకు పూర్తి సహకారాలు, దీవెనలు అందించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి,



యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి , కొండపాక కుక్కునూరు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగరావు, వీరపాక శ్రీనివాస్ రెడ్డి, వెలికట్ట గ్రామ అధ్యక్షుడు పెరుగు తిరుపతి, సీనియర్ నాయకులకు, కార్యకర్తలందరికి ధన్యవాదములు తెలిపారు.



జుక్కల్ మండలంలోని పడంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మద్నూర్ మాజీ మార్కెట్ కమిటీ డెరైక్టర్ విట్టల్ గారి సోదరుడి కుమారుడి వివాహం వేడుకల్లో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే సార్ గారు హాజరై వధవరులను ఆశీర్వదించడం జరిగింది, ఈ వివాహ వేడుకల్లో జుక్కల్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ యశోద నీలు పటేల్, పాకలి విజయ్,బస్వరాజు పటేల్, విట్టుపటెల్,వసరే రమేష్,శ్రీను పటేల్,సురేష్,%వఇ% సర్పంచ్ గంగాధర్, యువ నాయకులు జుక్కల్ మండల బిఆర్ఎస్ పార్టీ యువ అధ్యక్షులు జి.భాను గౌడ్, కాంబ్లె కిరణ్ ,%ంఎ% రహీమ్ ఉన్నారు..

# తాండూరులో ప్రభుత్వ ధాన్యం కొనుగోళ్లు నిల్

## ప్రైవేటుకు మొగ్గు భువుతున్న రైతులు నష్టపోతున్న అన్నదాతలు

బెల్లంపల్లి, డిసెంబరు05 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా రైతన్నకు తేమ నిబంధనలు శాపంగా మారాయి. తాండూర్ మండలం లో పీఏసీఎస్ సహకార సంఘం ఆధ్వర్యంలో రేచిని అచలపూర్ తాండూరులో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ధాన్యంలో తేమ శాతం అధికంగా ఉండడంతో కొనుగోళ్లు ముందుకు సాగడం లేదు. ధాన్యంలో తేమ 17 నుంచి 24 శాతం వరకు ఉంటోంది. దీంతో ధాన్యాన్ని మళ్లీ అరబెట్టుకుని తీసుకురావాలని కేంద్రాల నిర్వాహకులు చెప్పడంతో ధాన్యంలో తేమ 14 నుంచి 17 శాతంలోపే ఉండా లని కొనుగోలు కేంద్రాల సిబ్బంది చెబుతున్నారు. పొలాల్లో వరికోత యంత్రాల ద్వారా కోసిన ధాన్యాన్ని వెంటనే కేంద్రాలకు తరలించడంతో తేమ శాతం అధికంగా ఉంటుంది. దీనికి తోడు గడ్డి, తాలు ఉంటుందని, ఆరబెట్టి శుభ్రం చేసిన ధాన్యం తెస్తే ప్రభుత్వ ధర దొడ్డు రకం క్వింటాలుకు రూ. 2300, సన్నాలకు రూ.2320 ప తోపాటు బోనస్ రూ.500 ఇస్తామని అధికారులు చెబుతున్నారు.తేమ పేరుతో ధాన్యాన్ని కేంద్రాల సిబ్బంది కొనుగోలు చేయకపోవడంతో రైతులు ప్రైవేటు వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రైవేటు వ్యాపారులు తేమ శాతంలో కొంతమేర వెసలుబాటు కల్పిస్తుండటం, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలకు కొంచెం అటుఇటుగా ప్రైవేటులోనూ లభిస్తుండటంతో రైతులు మొగ్గు చూపుతున్నారు. కొందరు రైస్మిల్లర్లు వ్యాపారుల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వాతావరణ భయంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముతున్నారు. తేమ 25 నుంచి 30 శాతంపైగా ఉండ టంతో తడి ధాన్యం అమ్మితే తూకాల్లో కలిసి వస్తుందని, తేమశాతం తగ్గేవరకు ఉంటే నష్టపోతామన్న ఆలోచనతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఎండ లేకపోవడంతో ఆరబోసిన ధాన్యంలో తేమ శాతంలో మార్పు రావడంలేదు. కల్లాల వద్ద కాపలా ఉండడం, అకాల వర్షాలకు పంట కాపాడుకోవడం కష్టమని భావించిన రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు సమాచారం.



మరోవైపు సన్నాలకు ప్రభుత్వం క్వింటాల్కు రూ.500 బోనస్ ప్రకటించినప్పటికీ కొన్ని రకాల ధాన్యానికి బయటి మార్కెట్లోనే అధిక రేటు గిట్టుబాటు అవుతున్నందున వ్యాపారులకు పంటను విక్రయించే ఆలోచనతో రైతులు ఉన్నారు.
వానాకాలం సీజన్కు సంబంధించి మండలంలో మూడు కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటి వరకు గురువారం నాటికి క్వింటాలు ధాన్యం కూడా ప్రభుత్వం కొనుగోళ్లు చేయకపోవడం కొస మెరుపు

బోనస్పై అవగాహన లేమి....!

సన్నరకం ధాన్యంపై ప్రభుత్వం క్వింటాల్కు రూ. 500 బోనస్ ప్రకటించింది. బోనస్ వానాకాలం పంటకు వర్తింపజేస్తుండగా, యాసంగిపై రైతుల్లో సందేహాలు నెలకొన్నాయి. ఈ విషయమై అధికారులు అవగాహన కల్పించడం లేదు. ప్రభుత్వం చెబుతున్న సన్నాల్లోనూ అనేక రకాలు ఉన్నట్లు రైతులు పేర్కొంటున్నారు. వాటిపై అవగాహన కల్పించాల్సి ఉండగా, ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో ఏ రకం సాగు చేయాలో అయోమయంలో రైతులు ఉన్నారు. మండలంలోని భూముల తత్వం, రైతులకు గిట్టుబాటు అయ్యే విధంగా విత్తనాలు వేయడంపై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించాల్సి ఉండగా అవి కానరావడం లేదు. యాసంగి సీజన్లోనైనా సన్నరకాలపై అవగాహన కల్పించాలని రైతులు కోరుతున్నారు.

# విద్యార్థి భవాని ని అభినందించిన సెయింట్ పీటర్ స్కూల్ యజమాన్యం



హనుమకొండ, డిసెంబర్ 05(వుదయం జిల్లా ప్రతినిధి) : రంగారెడ్డి జిల్లాలో నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించినటువంటి పోటీలలో సెయింట్ పీటర్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ఏడవ తరగతి విద్యార్థిని భవాని ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా నుండి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి లో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా భవానిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు మత్యాస్ రెడ్డి, డైరెక్టర్ గోపు సునీత రెడ్డి, పిడి కుమారస్వామి, రమేష్, పి ఈ టి సాగర్ అభినందించారు.

# యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా సీరబోయిన సాయి కుమార్ ఎన్నిక

కొత్తగూడ డిసెంబర్ 05(వుదయం ప్రతినిధి ): ములుగు నియోజకవర్గం కొత్తగుడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పొగుళ్లపల్లి గ్రామానికి చెందిన సిరబోయిన సాయి కుమార్148 ఓట్లతో నిన్న విడుదల అయిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఫలితాల అధారంగా కొత్తగూడ మండల అద్యక్షులు గా విజయం సాధించారు.ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ కార్యకర్త పడ్డ కష్టాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తించింది అన్నారు నేటి నుంచి ఏదైతే బాధ్యత నా పైన ఉంటుందో సక్రమంగా పార్టీ విదేయుడుగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క అడుగుజాలో నడుస్తూ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటానని అన్నారు



# గోలేటి లో కంపనీ స్థాయి క్రికెట్ పోటీలు

## క్రీడా మైదానాన్ని పరిశీలించిన బెల్లంపల్లి ఏరియా జీఎం

బెల్లంపల్లి, డిసెంబరు05 (వుదయం ప్రతినిధి) 91వ వార్షిక క్రీడా పోటీలలో భాగంగా సింగరేణి కంపనీ స్థాయి క్రికెట్ పోటీలను గోలేటిలోని శ్రీ బీమన్న క్రీడా మైదానంలో నిర్వహిస్తుందన గురువారం జీఎం శ్రీనివాస్ మైదానం లో నిర్మిస్తున్న క్రికెట్ పిచ్ పనులను తనిఖీ చేశారు.

ఆరు రీజియన్ ల పరిధి క్రీడాకారుల కోసం ఏర్పాట్లు బాగుండాలని సివిల్ అధికారులను ఆదేశించారు. రాత్రి సమయంలో క్రీడాకారులు సాధన చేసేందుకు లైట్లు , సౌకర్యాలు కల్పించాలన్నారు.జీఎం వెంట ఎస్ ఓ టూ జీఎం కె రాజమల్లు , సివిల్ (ఎస్ఈ) మదీనా బాషా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి , సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం

నారాయణఖేడ్, డిసెంబర్05(వుదయం ప్రతినిధి): ప్రభుత్వం ఆర్టీసీల మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని రీజినల్ మేనేజర్ ప్రభులత అన్నారు. ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా సంగారెడ్డి ఆర్టీసీ డిపో ఆవరణలో గురువారం సభ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రయాణికుల కోసం కొత్త బస్సులను తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్ ఉపేందర్ పాల్గొన్నారు.

# కోళ్ల వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి

లక్షెట్టిపేట డిసెంబర్ 5:( వుదయం ప్రతినిధి ):- మండలంలోని లక్ష్మీపూర్ స్టేజి సమీపంలో బుధవారం రాత్రి 10:00 గంటలకు కోళ్ళ వ్యాన్ ఢీకొని నంబాల గ్రామానికి చెందిన రాళ్లబండి సురేందర్ అనే 33 సంవత్సరాల వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని ఎస్సై సత్తీష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు తన బైక్ పై మంచిర్యాలలో ఉండే తన అక్క వద్దకు వెళ్తుండగా ఎదురుగా మంచిర్యాల నుండి లక్షెట్టిపేట వైపు వస్తున్న కోళ్ళ వ్యాన్ ఢీ కొట్ట గా మెడపై రక్తపు గాయమై, చేతులు కాళ్లు విరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి పెళ్లి కాలేదు మృతుని తమ్ముడు సుదాకర్ పిర్యాదు మేరకు అదనపు ఎస్సై రామయ్య ప్రమాదానికి కారణమైన వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు



